తిరుమలలో వన్యప్రాణుల సంచారంపై

వదంతులు సృష్టించొద్దు : టిటిడి

ప్రజాశక్తి–తిరుమల: తిరుమల కాలిబాటలో చిరుత, ఎలుగు బంటిల సంచారం, కదలికలపై ఎప్పటికప్పుడు కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తున్నామని, వదంతులు సృష్టించొద్దని టిటిడి అటవీశాఖ అధికారి శ్రీనివాస్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ కాలిబాటలో వచ్చే భక్తులకు జిల్లా అటవీ శాఖ అధికారులు జాగ్రత్తలు, సూచనలు చేస్తున్నారని, వన్య ప్రాణుల సంచారం ఎక్కువగా ఉన్న చోట రెస్క్యూ బందాన్ని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. శేషాచలం అడవులు చిరుతలకు, ఎలుగు బంటిలకు ఆవాసంగా ఉందని, రాత్రి పూట కాలిబాటలో భక్తులను గుంపులుగా పంపిస్తున్నామని తెలిపారు. వన్య ప్రాణుల సంచారం, కాలిబాట గూర్చి అపోహలు, వదంతులు సష్టించకండి అని పేర్కొన్నారు.

పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలి

యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మిరాజా డిమాండ్

సదస్సులో మాట్లాడుతున్న యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మి రాజా

ప్రజాశక్తి–వెంకటగిరి: ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) తిరుపతి జిల్లా మధ్యంతర కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ అధ్యక్షతన ఆదివారం వెంకటగిరిలోని పింజల వీరయ్య కళ్యాణ మండపంలో జరిగింది. ఈ కౌన్సిల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మి రాజా హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేయటానికి జీవో 117ను అమలు చేయటాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. జీవో 117 అమలుతో ప్రాథమిక పాఠశాలలు మూతపడే దశకు మారాయన్నారు. ఒక కిలోమీటర్ పరిధిలో ఉన్న ప్రాథమిక పాఠశాల్లోని మూడు, నాలుగు, ఐదు తరగతులు సమీపంలోని ఉన్నత పాఠశాలలో కలపడం వలన ఆ పాఠశాలలో కూడా గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. ప్రభుత్వానికి ఇప్పటికైనా చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఏమి చేయాలనేది ఉపాధ్యాయ రంగంలో పనిచేస్తున్న ఉపాధ్యాయ సంఘాలను, ఎమ్మెల్సీలను, మేధావులను కూర్చోబెట్టి చర్చ జరపాలని డిమాండ్ చేశారు. నాడు– నేడు పేరుతో రంగులు హంగులతో పాఠశాల స్థితిగతులు మారవని నాణ్యమైన బోధన చేయటానికి ఉపాధ్యాయులకు అవసరమైన అనుకూల పరిస్థితులు కల్పించాలని, అలాగే విద్యార్థులకు నాణ్యమైన విద్య ఎందుకు అందటం లేదు అనే విషయంపై సమగ్ర చర్చ జరపాల్సిన అవసరం ఉందన్నారు. ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ మాట్లాడుతూ టూర్లు ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి ఉపయోగపడవని, విద్యార్థులకు నాణ్యమైన విద్య కూడా అందదని గుర్తించాలన్నారు. ఉపాధ్యాయులను ప్రశాంతమైన వాతావరణంలో బోధన చేసుకోవటానికి అనుకూల పరిస్థితులు కల్పించాలన్నారు. అలా కాకుండా ప్రభుత్వ అధికారులు అదిరింపులు, బెదిరింపులతో భయపెట్టి, విద్యను గాడిలో పెడుతున్నట్లు ప్రజలకు భ్రమలు కల్పించడం తప్ప ఏమి ఒరిగేది లేదన్నారు. ఈసమావేశాన్ని ప్రారంభించిన యూటీయఫ్ రాష్ట్రకార్యదర్శి ఎస్ఎస్.నాయుడు మాట్లాడుతూ బదిలీలు, పదోన్నతులు, రేషనలైజేషన్ చేసి మూడు నెలలు కూడా గడవకముందే మళ్లీ వర్క్ అడ్జస్ట్మెంట్ పేరుతో ఉపాధ్యాయ లోకాన్ని గందరగోళాన్ని గురి చేయడం ప్రభుత్వ కక్ష సాధింపు చర్యంగా కనిపిస్తుందన్నారు. ప్రభుత్వం విద్యాసంవత్సరం మధ్యలో వర్క్ అడ్జస్ట్మెంట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, వెంటనే వర్క్ అడ్జస్ట్మెంట్ ప్రక్రియను ఆపాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. గత రెండు నెలలుగా అనేక ప్రాతినిధ్యాలు, నిరసన కార్యక్రమాలు చేపట్టినా ప్రభుత్వ వైపు నుండి ఎలాంటి స్పందన లేకపోవడం అన్యాయమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ జీతాలు చెల్లించాలని లేనిపక్షంలో ఈ నెల 23న చలో కమిషనర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. సిపిఎస్ రద్దు చేసి జిపిఎస్ అమలు చేస్తామనే ప్రభుత్వ ప్రకటనను తీవ్రంగా ఖండిస్తున్నామని, సిపిఎస్ రద్దుకు ప్రత్యామ్నాయం పాత పెన్షన్ విధానం అమలు తప్ప మరొకటి కాదన్నారు. పాత పెన్షన్ విధానం అమలు చేసే వరకు ఉద్యమాలను ఉధతం చేస్తామని హెచ్చరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాలరెడ్డి ప్రసంగిస్తూ ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థిక బకాయిలన్నింటిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. మెడికల్ రీయంబర్స్మెంట్ చెల్లింపులో తీవ్ర నిర్లక్ష్యం అవలంభిస్తుందన్నారు. పెండింగ్‌లో ఉన్న మెడికల్ బిల్లులు అన్నింటిని వెంటనే చెల్లించేల చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ మాట్లాడుతూ విలీన పాఠశాల ఉపాధ్యాయుల సమస్యలన్నింటినీ వెంటనే పరిష్కరించాలని కోరారు. మున్సిపల్ ఉపాధ్యాయులకు బదిలీలు పదోన్నతులు చేపట్టదానికి చర్యలు తీసుకోవాలన్నారు. 12వ పిఆర్సి కమిటీ వేస్తున్నట్లు ప్రకటించిన ప్రభుత్వం ఇప్పటివరకు 11వ పిఆర్‌సికి సంబంధించిన అరియర్స్ చెల్లించకపోవడం దారుణం అన్నారు. సమావేశంలో కుమారస్వామి, ఉదయకుమార్, సదాశివరెడ్డి, శేఖర్, శ్రీదేవి, నిర్మల, పద్మజ, సూర్యప్రకాష్, రమేష్ నాయుడు, రాజేష్ బాబు, రామచంద్రయ్య, ఆదినారాయణ, ఎం.వెంకటేశ్వర్లు, చలపతి, అశోక్ బాబు, శ్రీహరి, మస్తానయ్య, వెంకటకష్ణ, శ్రీనివాసులు, మోహన్ బాబు, బండి మధు, హరిబాబు, సుధీర్, ప్రభాకర్ పాల్గొన్నారు.

ధర పెరిగినా అదే రాయితీ

వినియోదారులపై సిలిండర్ భారం

ప్రజాశక్తి– తిరుపతి టౌన్: చమురు సంస్థలు సిలిండర్ ధరలు పెంచుతూనే ఉన్నారు. ఏ మాత్రం ధరలు తగ్గించడం లేదు. నిత్యం గ్యాస్ ధరలు పెంచుతూ వినియోదారుల నడ్డి విరుస్తున్నారు. ధర పెరిగిన రాయితీ మాత్రం రూ19.20 పైసలు మించడం లేదు. పెరుగుతున్న గ్యాస్ ధరల భారం ప్రజలు మోయలేకపోతున్నారు. దీపం పథకంలో రాయితీని పెంచలేదు. ఉజ్జల పథకంలో రూ.200లు జమ చేయడం ఏమిటని వినియోగదారులు కేంద్రాన్ని ప్రశ్నిస్తున్నారు. 2020లో సెప్టెంబర్‌లో గ్యాస్ ధర రూ.628.50లు ఉండగా మూడేళ్ల తర్వాత రూ.608.50లకు చేరుకోగా మళ్లీ ధర పెరిగి రూ.1137లకు చేరింది. అక్కడి నుంచి 17 నెలల పాటు ప్రతిసారి పెరుగుతూనే ఉంది. పర్యావరణ కాలుష్యం పేరుతో కేంద్ర ప్రభుత్వం ప్రతి పేదవాడికి గ్యాస్ సిలిండర్లు ఇచ్చింది. మహిళలు కట్టెల పొయ్యి వలన పొగ, కాలుష్యంతో ఇబ్బందులు పడుతున్నారని వివిధ పథకాలతో కేంద్ర ప్రభుత్వం ఉచితంగా కేంద్రంలో అధికారంలో ఉన్న గ్యాస్ సిలిండర్లు మంజూరు చేసింది.

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఉజ్జల పథకాన్ని రెండు దఫాలుగా రాయితీ కనెక్షన్లు ఇవ్వడం జరిగింది. చమురు కంపెనీలు గ్యాస్ సిలిండర్ ధరలు పెంచినప్పుడు కేంద్ర ప్రభుత్వం రాయితీని ఓ రకంగా ఇచ్చిపేదలకు తక్కువ ధరలకే సబ్సిడీతో సిలిండర్లు ఇచ్చేవారు. గత లబ్ధిదారులకు ఉజ్జల పథకంలో రూ.200లు అందజేసేవారు. దీపం పథకం సాధారణ పథకంలో ఉన్నవారికి రూ19.20లు జమ చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇలాంటి వివక్షత ఎందుకు పాటిస్తా ఉందని లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారు.

మిగిలిన వారికి వర్తింప చేయాలి..

రాష్ట్ర ప్రభుత్వం 2000 –8వ సంవత్సరంలో దీపం పథకం కింద ఉమ్మడి చిత్తూరు జిల్లాలో సుమారు మూడు లక్షల గ్యాస్ కనెక్షన్లు ఉచితంగా ఇవ్వడం జరిగింది. మూడేళ్ల కిందట కేంద్ర ప్రభుత్వం సుమారు 4,500 కనెక్షన్ ఇవ్వడం జరిగింది. కేవలం తక్కువ మందికి రాయితీలు ఇచ్చి మిగిలిన వారికి వర్తింపక చేయకపోవడం దారుణమని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. ఈ విషయం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం దష్టికి తీసుకెళ్లి న్యాయం చేసేలా చూడాలని వినియోగదారులు కోరుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆ విధంగా అడుగులు వేయాలని వినియోగదారులు కోరుతున్నారు.

2022 మార్చి నుంచి పెరిగిన ధరలు

తేదీ	పెరిగిన ధరలు
22.3.2022	రూ.984లు
07.5.2022	రూ.1034లు
18.5.2022	రూ.10 37లు
06.7.2022	రూ.1087లు
1.3.2023	రూ.1137లు

మైనర్ ప్రేమజంట ఆత్మహత్య

ప్రజాశక్తి– తిరుపతిబ్యూరో: తిరుపతి జిల్లా భాకారాపేటలో దారుణం చోటుచేసుకుంది. ఓ మైనర్ ప్రేమ జంట చెట్టుకు ఉరి వేసుకుని మృతి చెందిన సంఘటన ఆదివారం జరిగింది. అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం చిట్టెంవారిపల్లికి చెందిన కళ్యాణి (15), చిత్తూరు జిల్లా చౌడేపల్లె మండలం జోగిఇండ్లు (కొత్తిండ్లు)కు చెందిన యుగంధర్ (17) పుంగనూరు ఎంసివి జూనియర్ కాలేజీలో ఇంటర్ సెకండియర్ చదువుతున్నాడు. వీరిద్దరూ గతకొంత కాలంగా ప్రేమించుకుంటున్నారు. ఇద్దరి కులాలు వేరు కావడం, తాము మైనర్లు కావడంతో తమ ప్రేమని ఇంట్లో అంగీకరించరనే ఉద్దేశంతో ఈనెల 18వ తేదీ రాత్రి ఇంటి నుంచి ఇద్దరు పరారయ్యారు. అదే రోజు పెళ్లి చేసుకుని ఆదివారం చిన్నగొట్టికల్లు మండలం భాకరాపేట సమీపంలోని భాకరాపేట ఘాట్ అడవుల్లోకి వచ్చి ఇంటికి తిరిగి వెళ్లలేని పరిస్థితిలో చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. భాకరాపేట పోలీసులు సంఘటన స్థలం చేరుకొని ఇద్దరు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. భాకరాపేట ఇన్‌చార్జి సిఐ రాజశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తిరుపతిలో కొత్త ఎంఐ షోరూం ప్రారంభం

ప్రజాశక్తి– తిరుపతి సిటీ: తిరుపతిలో నూతన ఎంఐ షోరూమ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి మీడియాతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌లో కొత్త ఎంఐ స్టోర్‌తో షవోమీ ఇండియా తన ఆఫ్‌లైన్ ఉనికిని బలోపేతం చేసుకుందన్నారు. కొత్త స్టోర్‌లతో, షవోమీ వ్యక్తిగతీకరించిన అనుభవాన్ని పునర్నిర్వచించేందుకు, దేశవ్యాప్తంగా కీలక ప్రాంతాలలో కస్టమర్ టచ్ పాయింట్‌లను విస్తరించేందుకు సిద్ధంగా ఉంది. దేశంలో అత్యంత ప్రియమైన, విశ్వసనీయ స్మార్ట్‌ఫోన్, ఏఐఓటీ బ్రాండ్ షవోమీ ఇండియా, పండుగ సీజన్‌కు ముందు తన రిటైల్ నెట్‌వర్క్‌ను బలోపేతం చేస్తూ ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో కొత్త ఎంఐ స్టోర్‌ను ప్రారంభించామన్నారు. ఆఫ్‌లైన్ విస్తరణతో వినియోగదారులకు షవోమీ ఇండియా ప్రీమియం స్మార్ట్‌ఫోన్‌లు, సరసమైన ధరలో స్మార్ట్‌ఫోన్‌లు, జీవనశైలి ఉత్పత్తుల పోర్ట్‌ఫోలియోతో లీనమయ్యే అనుభవాన్ని, లోతైన ఎంగేజ్‌మెంట్‌ను అందిస్తుందని వెల్లడించారు. కొత్త ఎంఐ స్టోర్‌లు రిటైల్ అనుభవాన్ని సరికొత్త స్థాయికి తీసుకువెళతాయి. ఇంటరాక్టివ్ డెమోలు నిపుణుల మార్గదర్శకత్వంతో, వినియోగదారులు షవోమీ తాజా సాంకేతికతలను అర్థం చేసుకోవడం, ఆస్వాదించడమే కాకుండా ఈ స్టోర్‌లలో సంతప్తికరమైన షాపింగ్ అనుభవాన్ని పొందుతారని అభిప్రాయం వ్యక్తం చేశారు.

శ్రీ పద్మావతి మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో

డిసిసిపి కోర్సులో స్పాట్ అడ్మిషన్లు

ప్రజాశక్తి– క్యాంపస్: టీటీడీ ఆధ్వర్యంలోని శ్రీపద్మావతి మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో డిప్లొమా ఇన్ కమర్షియల్ అండ్ కంప్యూటర్ ప్రాక్టీస్ కోర్సులో ప్రవేశాలకు సెప్టెంబర్ మొదటి వారంలో స్పాట్ అడ్మిషన్ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సులో చేరదలుచుకున్న విద్యార్థులు పాలిసెట్ కౌన్సిలింగ్ (2వ విడత)లో డిసిసిపి కోర్స్ ఆప్షన్‌ను, కాలేజీ కోడ్: ఎస్‌పిడబ్ల్యూటి ఆప్షన్‌గా ఎంచుకోవాలనానరు. ఈకోర్సులకు ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు మాత్రమే ఉంటుందని, విద్యార్థినులకు ఉచితంగా హాస్టల్ సదుపాయం ఉందని ఈఅవకాశాన్ని విద్యార్థినులు వినియోగించుకోవాల్సిందిగా కోరారు. మరిన్ని వివరాలకు సెల్ నెం. 98487 97024, 62815 63804, 62810 94304 నంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

నిత్య హోమశాల నిర్మాణానికి శంఖుస్థాపన

ప్రజాశక్తి– క్యాంపస్: శ్రీవేంకటేశ్వర వేదవిశ్వవిద్యాలయం విద్యార్థులు ప్రతిరోజు సంధ్యావందనం, అగ్ని కార్యం (హోమం) చేసుకోవడానికి వీలుగా నిత్య హోమశాల నిర్మాణానికి జేఈవో సదా భార్గవి ఆదివారం శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జేఈవో సదా భార్గవి మాట్లాడుతూ విద్యార్థులు నిత్య హోమం చేయడం కోసం రూ.91లక్షలతో అగ్నిశాల నిర్మాణానికి టీటీడీ అనుమతించిందని తెలిపారు. అనంతరం జేఈవో విశ్వవిద్యాలయ ఉప కులపతి ఆచార్య రాణి సదాశివమూర్తితో కలసి విద్యార్థుల వసతి సముదాయం వద్ద పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ ఏవి రాధేశ్యామ్, ఈఈ మల్లిఖార్జున ప్రసాద్, డీన్ గోలి సుబ్రహ్మణ్యశర్మ, సంయోజకులు సత్యనారాయణా చార్యులు సిబ్బంది, అధ్యాపకులు పాల్గొన్నారు.

రామకృష్ణాపురంలో అగ్రవర్ణాల కులాహంకారం

- దళితులను ఆలయంలోకి రాకుండా తాళం
- బయటే పొంగళ్లు పెట్టి మొక్కులు తీర్చుకున్న ఎస్సీలు
- అధికారుల చర్యలు అంతంతమాత్రం

తహశీల్దారుకు వినతిపత్రం ఇస్తున్న దళిత సంఘ నాయకులు

ప్రజాశక్తి– పుత్తూరుటౌన్

తిరుపతి జిల్లా పుత్తూరు మండలం రామకృష్ణాపురం గ్రామంలోని దళిత కుటుంబాలు నేటికీ వివక్షతకు గురవుతూనే ఉన్నారు. గ్రామంలోని జరుగుతున్న పోలాక్షమ్మ అమ్మవారి ఉత్సవాలల్లో దళితుల ప్రవేశం లేకుండా కులాహంకారంలో అదే గ్రామంలోని అగ్రవర్ణాలకు చెందిన వారు అడ్డుకుంటున్నారు. ఉత్సవాలలో ఆలయంలోకి ప్రవేశం లేకుండా తరచూ వివక్ష చూపుతున్నారు. శనివారం దళిత కుటుంబాల వారు ఆలయంలో అమ్మవారికి పొంగళ్లు పెట్టేందుకు ఆలయానికి చేరుకోగానే అగ్రవర్ణాలకు చెందిన వారితోపాటు ఆలయ పూజారి సైతం ఆలయానికి తాళాలు వేసి వెళ్లిపోయారు. దళితులకు ఆలయ ప్రవేశం కల్పించాలని ఆలయం వద్దనే నిరసనకు దిగారు. గత మూడు నెలలుగా దళితహక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు మహేష్, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశులు ఆధ్వర్యంలో పోరాటం చేస్తున్నా. అగ్రవర్ణాల కులాహంకారంతో దళితులను ఆలయ ప్రవేశం చేయకుండా అడ్డుకోవడం దారుణమన్నారు. ఆదివారం పోలక్షమ్మ అమ్మవారిని చుట్టుపక్కల ఏడు గ్రామాల్లో ఊరేగింపు అనంతరం రామకష్ణాపురం దళితవాడకు రావాల్సి ఉండగా కులవివక్షతో రాకుండా ఆలయ కమిటీ ఛైర్మన్ అడ్డుకోవడం దారుణమని వాపోయారు. గ్రామానికి పూర్వకాలం నుంచి వస్తున్న గ్రామదేవత ఊరేగింపు ఆదివారం రాకపోయేసరికి గ్రామస్తులు ఏం కీడు జరుగుతుందోనని భయభ్రాంతులకు గురవుతున్నారు. ఈ విషయమై ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని పెద్ద ఎత్తున చేస్తామని గ్రామస్థులు తెలిపారు. అనంతరం తహశీల్దారు పరమేశ్వరస్వామి, పుత్తూరు ఎస్పై వెంకట మోహన్‌లకు వినతిపత్రాలు అందించారు. మండల కేంద్రం పుత్తూరులోని అంబేద్కర్ విగ్రహానికి దళిత సంఘాల నాయకులు, గ్రామస్తులు పూలమాలలు వేసి నిరసన తెలిపారు. అక్కడి నుంచి ర్యాలీగా పోలీస్‌స్టేషన్‌కు చేరుకొని ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో దళిత, గిరిజన జిల్లా అధ్యక్షులు వై నందయ్య, గోపి, బాబి, సాయికిరణ్, సత్యవేడు నియోజకవర్గ బహుజన సమాజ్ పార్టీ ఇన్‌ఛార్జి ధన, గ్రామస్తులు గజపతి, మనోహర్, భాస్కర్, చక్రపాణి, మునెయ్య, హరికష్ణ, దేశమ్మ, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలి

రామకష్ణాపురం పంచాయతీలోని పోలాక్షమ్మ అమ్మవారి ఆలయంలో దళితుల ప్రవేశాన్ని అడ్డుకోవడం.. ఆలయానికి తాళాలు వేయడం దారుణమని.. అడ్డుకుంటున్న ఆలయ కమిటీ ఛైర్మన్‌తోపాటు అగ్రవర్ణాలపై వెంటనే పుత్తూరు డీఎస్పీ స్పందించి ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలి. అగ్రవర్ణాల వారు దళితుల ఆలయ ప్రవేశాన్ని అడ్డుకోవడం చూస్తే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను అవమాన పరిచినట్లే. ఇలాంటి వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి. కులమతాలకు అతీతంగా నేడు సమాజం ముందుకెళుతుంటే ఇలాంటి చీడపురుగులపై వెంటనే చర్యలు తీసుకోకుంటే ప్రమాదకరం. చర్యలు తీసుకోకుంటే రాష్ట్ర వ్యాప్తంగా దళిత సంఘాలను ఏకం చేసి పోరాటం ఉధృతం చేస్తాం.

– గూకూరు కరుణ, పుత్తూరు సీనియర్ దళిత నాయకుడు

'యూనివర్సిటీ' సినిమాను ఆదరించండి



ప్రజాశక్తి – క్యాంపస్: విశ్వవిద్యాలయాలలో పోటీ పరీక్షల కోసం చదివే నిరుపేద విద్యార్థుల కష్టనష్టాలను ప్రత్యక్షంగా సామాజిక కోణంలో చూపించి, నిరుద్యోగ యువత కోసం తీసిన సినిమా యూనివర్సిటీ సినిమాని ఆదరించాలని ప్రముఖ దర్శకుడు ఆర్.నారాయణ మూర్తి యూనివర్సిటీ విద్యార్థులను కోరారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని శ్రీనివాస ఆడిటోరియంలో 'యూనివర్సిటీ' అనే సినిమా ప్రమోషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను 'యూనివర్సిటీ' అనే సినిమాను నిర్మించాలని రెండు తెలుగు రాష్ట్రాలను కాకుండా దేశంలోని అన్ని రకాల విశ్వవిద్యాలయాలలో చదివే యువత, నిరుద్యోగులు, నిరుపేద బడుగు బలహీన వర్గాల అందరికీ వారి యొక్క జీవన పరిస్థితులను, ఆర్థిక పరిస్థితులను, సామాజిక పరిస్థితులను పూర్తిస్థాయిలో ప్రతిబింబించే విధంగా చిత్రీకరణ చేయడం జరిగిందన్నారు. డిగ్రీ అయిపోయిన తర్వాత నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థులు తల్లిదండ్రులకు చదువులను కొనసాగిస్తూ నోటిఫికేషన్లు పేపర్ లీకేజీలతో జీవితాలను నాశనం చేసుకుంటున్నా వారిని చూపించడం జరిగిందన్నారు. విద్యార్థులారా యూనివర్సిటీ సినిమాలు సామాజిక కోణంలో అన్ని విషయాలను పాటల రూపంలో కూడా తల్లిదండ్రుల ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. దయచేసి 'యూనివర్సిటీ' సినిమా చూసి సినిమా అంశాలను దష్టిలో పెట్టుకొని విద్యార్థులు ఉన్నతంగా చదివి చదువులలో రాణించాలని, ఉన్నత ఉద్యోగాలు సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో పాటల రచయిత రమేష్, హరీష్, విద్యార్థి సంఘం నేతలు మాధవ కష్ణ, మల్లికార్జున, సదాశివ, సుందర్ రాజు, రామకష్ణ నాయుడు, అశోక్, సుబ్రహ్మణ్యం, విద్యార్థులు ఉన్నారు.

జాతీయ స్థాయిలో డాక్టర్ సిపాయికి అరుదైన గౌరవం

ఫిస్టులా సదస్సులో సన్మానం

డాక్టర్ సిపాయిని సన్మానిస్తున్న డాక్టర్ పర్వేష్

ప్రజాశక్తి–రేణిగుంట:

ముంబైలో జరుగుతున్న జాతీయ ఫిస్టుల సదస్సులో రష్ ఆసుపత్రి అధినేత ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యంకు అరుదైన గౌరవం లభించింది. ముంబైలో జరుగుతున్న జాతీయ ఫిస్టులా సదస్సు 2023లో తిరుపతి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత ప్రముఖ యూరో లేజర్ సర్జన్ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యంను భారత కోలో రెక్టల్ సర్జన్ సంఘం అధ్యక్షులు డాక్టర్ పర్వేష్ నిర్వాహకులు నిరంజన్ అగర్వాల్ సన్మానించారు. ఫిస్టులా భగంధరాల చికిత్సలలో వస్తున్న అదునాత లేజర్ విధానాలతో పాటు పురాతన దేశి ఆయుర్వేద శస్త్రచికిత్స విధానాలపై జాతీయ అంతర్జాతీయ నిపుణులు తమ వైజ్ఞానిక పత్రాలతో పాటు లైవ్ వర్క్‌షాప్‌ల ద్వారా అధునాతన మెలకువలను దేశం నలుమూలల నుంచి వచ్చిన శస్త్రచికిత్స మెలుకువలను నిపుణులకు వివరించారు. కోత, కుట్లు, రక్త నష్టం లేకుండా 12 గంటలలో డిశ్చార్జ్ అవ్వగలిగే సౌలభ్యం లేజర్ వల్ల ఉన్నట్లు నిపుణులు వివరించారు. ఈమొత్తం సదస్సు కార్యక్రమాలను వివిధ రాష్ట్రాలలోని 50కేంద్రాలలో వేలాది మంది శస్త్రచికిత్స నిపుణులు దూర దశ్య మాధ్యమం ద్వారా వీక్షించారు. భగంధరము, ఫిస్టులా, మొలలు, సైనస్ మొదలగు కోలోరెక్టల్ వ్యాధులకు ఫ్యాకల్టీగా డాక్టర్ సిపాయి సుబ్రమణ్యంను ఈ సదస్సు లో ఎంపిక చేశారు.

కన్వెన్షన్ బేస్డ్ పోలింగ్ సిస్టం ద్వారా

కేసులు త్వరితగతిన పరిష్కారం: ఎస్పీ

ప్రజాశక్తి– తిరుపతి సిటీ

తిరుపతి జిల్లా పోలీసులు కన్వెన్షన్ బేస్డ్ పోలీసింగ్ సిస్టం అమలు చేసి గత 3నెలల కాలంలో 87 కేసులలో నేర నిరూపన అయ్యి నేరస్తులకు కారాగార శిక్షలు పడేటట్లు చేయగలిగారని జిల్లా ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర డిజిపి కెవి.రాజేంద్రనాథ్ రెడ్డి భవిష్యత్తు కార్యాచరణతో రాష్ట్ర వ్యాప్తంగా శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా భావించి తప్పుచేసిన వ్యక్తి శిక్ష అనుభవించి తీరాలని కన్వెన్షన్ బేస్డ్ పోలీసింగ్ సిస్టం ప్రారంభించారని తెలిపారు. బాధితులకు సకాలంలో న్యాయం జరగాలని, ప్రయారిటీ కేసులలో కోర్టులో విచారణకు వచ్చి నేర నిరూపణ అయ్యి శిక్ష పడితే ప్రజలలో నేరం చేసే వ్యక్తులకు, నేరం చేయడానికి భయం వస్తుందని పేర్కొన్నారు. ప్రతి పోలీస్ అధికారికి కొన్ని కేసులను పర్యవేక్షణ చేసే విధంగా 900 ప్రయారిటీ కేసులను విభజించి డిఎస్పిలకు 5 అతి తీవ్రమైన కేసులు, సీఐలకు 6 తీవ్రమైన కేసులు, ఎస్ఐలకు 10 కేసులుగా జిల్లా పోలీస్ అధికారులకు అప్పగించామని అన్నారు. తదనుగుణంగా కోర్ట్ షెడ్యూల్ మేరకు వాయిదా వేయకుండా, నిర్లక్ష్యం చేయకుండా 3 నెలల కాల వ్యవధిలో 87 కేసులలో అధికారులు, కోర్ట్ కానిస్టేబుల్ల కఠిన శ్రమ ఫలితంగా ఇందులో 13 గ్రేవ్ కేసులలో ముద్దయిలకు శిక్షలు ఖరారై జైలు శిక్ష అనుభవిస్తున్నారు. ఈ 13 గ్రేవ్ కేసులలో 3 కేసులలో జీవిత కాలపు జైలు శిక్ష, 2 పిఒసిఎస్ఓ కేసులలో 20 సంవత్సరాల జైలుశిక్ష అమలైందని తెలిపారు. మిగిలిన కేసులన్నిటికి కూడా 5సంవత్సరాల వరకూ కఠిన కారాగార శిక్ష పడటం జరిగిందని తెలిపారు. రాష్ట్ర డిజిపి ప్రత్యేక చొరవతో జిల్లాలో ప్రయారిటీ కేసులను ఎంచుకొని కోర్టులో విచారణకు వచ్చి శిక్షలు పడేలా చర్యలు తీసుకున్నామని ఎస్పి తెలిపారు. ఇటీవల కాలంలో కన్వెన్షన్ బేస్డ్ పోలీసింగ్ సిస్టం అమలు చేసి కొన్ని గ్రేవ్ కేసులలో నేర నిరూపణ చేసి, నేరస్తులకు శిక్ష పడటం వలన జిల్లా పోలీసుల కషి ఫలించడమే రాష్ట్ర డిజిపి ముందు చూపుకు నిదర్శనమన్నారు.

22 నుండి 25వ తేదీ వరకు

జిల్లాలో మొబైల్ ఆధార్ క్యాంపులు : కలెక్టర్

ప్రజాశక్తి – తిరుపతి టౌన్: ఈనెల 22 నుండి 25వ తేదీ వరకు జిల్లాలోని అన్ని మండలాలు, మున్సిపాలిటీల్లో మొబైల్ ఆధార్ క్యాంపులను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వెంకట రమణారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆధార్ క్యాంపు నందు పొందగల సేవలు ఏవంటే... నూతనంగా ఆధార్ కార్డు నమోదు, 5 నుంచి 15 సంవత్సరాలు దాటిన బాలబాలికలకు తప్పనిసరి బయోమెట్రిక్ అప్డేట్ సేవలు పూర్తి ఉచితంగా పొందవచ్చును. ఆధార్ కార్డ్ ప్రింట్ కొరకు రూ.30, ఇంటి చిరునామా మార్పు కొరకు రూ.50, ఇంటి చిరునామాతో పాటు బయోమెట్రిక్ అప్డేట్ కొరకు రూ.100 రుసుం చెల్లించాల్సి ఉంటుందని, మరీ ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం 2010 నుండి 2016 సంవత్సరాల మధ్య ఆధార్ నమోదు చేసుకొని, తర్వాత ఒక్కసారి కూడా అప్డేట్ చేసుకోని వారు ఏదైనా రుజువు సమర్పించి తమ ఆధార్ కార్డును అప్డేట్ చేసుకోవాలని, దీని కొరకు రూ.50 రుసుం చెల్లించవలెనని వారు తెలిపారు. నూతనంగా ఏర్పడిన తిరుపతి జిల్లా పరిధిలోని పౌరులు తమ ఆధార్ కార్డు చిరునామాలో పాత జిల్లాల పేర్లను తిరుపతి జిల్లాగా మార్చుకొనుటకు ఆధార్ ప్రాధికార సంస్థ ద్వారా అవకాశం కల్పించబడిందని, మీ సమీపంలోని ఆధార్ క్యాంపు వివరాల కోసం సమీప గ్రామ, వార్డు సచివాలయాన్ని లేదా మీ వాలంటీర్‌ను సంప్రదించాలని, తిరుపతి జిల్లాలో ఇప్పటివరకు గ్రామ, వార్డు సచివాలయం ద్వారా 2,52,755 ఆధార్ సేవలను ప్రజలకు అందించడం జరిగిందని తెలిపారు. కావున తిరుపతి జిల్లాలోని ప్రజలందరూ ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

విద్యుదాఘాతంతో ఏనుగు మృతి

ప్రజాశక్తి– బైరెడ్డిపల్లి : మండలంలోని నెల్లిపట్ల పంచాయతీ నల్లగుట్లపల్లి గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో విద్యుదాఘాతంతో ఏనుగు మతిచెందిన ఘటన చోటు చేసుకుంది. అటవీ ప్రాంతానికి సమీపంలోని అయ్యప్పనాయుడు అనే రైతు పొలంలోని విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టడంతో కరెంట్ షాక్ తగిలి శనివారం రాత్రి ఓ ఏనుగు మరణించింది. అటవీశాఖ అధికారులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నెల్లిపట్ల గ్రామం అటవీ ప్రాంతంలోని వ్యవసాయపొలాల వద్దకు తరచూ ఏనుగులు గుంపులుగా వచ్చి పంటలపై దాడి చేస్తుంటాయి. శనివారం రాత్రి ఏనుగులు గుంపు పంటపొలాలలో సంచరిస్తుండగా విద్యుత్ స్తంభాన్ని ఢీకొనడంతో కరెంట్ షాక్‌కు గురై ఏనుగు అక్కడికక్కడే మతి చెందింది. అటవీ శాఖ అధికారులు ఆదివారం ఉదయం సంఘటన స్థలాన్ని సందర్శించి ఏనుగుకు శవపరీక్ష చేసి అనంతరం అంత్యక్రియలు నిర్వహించారు. ఇకనైనా అధికారులు స్పందించి ఏనుగులు సంచరిస్తున్న ప్రాంతాల్లో తగుచర్యలు తీసుకోవాలని రైతులు, చుట్టుపక్కల గ్రామస్తులు కోరుతున్నారు.

ఆటో కార్మిక యూనియన్ మహాసభకు తరలిరండి

ప్రజాశక్తి -కోట : ప్రథమ మహాసభ ఆగస్టు 27న కాళహస్తిలో జరగనున్న కార్యక్రమానికి భారీగా తరలి రావాలని కోట సిఐటియు మండల కార్యదర్శి ఎమ్.హరినాథ్, అధ్యక్షులు రమణయ్య తెలిపారు. ఆదివారం కోట బస్టాండ్ సమీపంలోని 'దాద రాయగుంట సెంటర్' లో ఆటో స్టాండ్‌లో కరపత్రాలు విడుదల చేశారు. కార్యక్రమంలో ఆటో కార్మికులు పసబాక రమణయ్య, కె.వి.రమణయ్య, సి.హెచ్. కష్ణయ్య, పసబాక కష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

పద్మావతి మహిళా వర్సిటీలో ఫుడ్ ఫెస్ట్

ప్రజాశక్తి-క్యాంపస్: శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం, మైక్రోబయాలజీ, ఇండస్ట్రియల్ మైక్రోబయాలజీ, బయోకెమిస్ట్రీ విద్యార్థులు ఆహార భద్రత-నాణ్యత నిర్వహణ ఆధారంగా ఫుడ్ ఫెస్ట్‌ని నిర్వహించారు. ప్రోబయోటిక్స్ ప్రభావం, బ్యాక్టీరియా ప్రాముఖ్యత కలిగిన ఇందూరాత ఆహారాలుగా, ఆహారాల పులియబెట్టడం, ప్రాసెసింగ్‌లో ఈస్ట్, కొంబుచా, సౌయర్‌క్రాట్, మిల్లెట్ ఐటమ్స్, రాగి మాల్ట్ మరియు పులియబెట్టిన పాల ఉత్పత్తులు, చికెన్ ఊరగాయ, బీట్ కేక్ ప్రదర్శనలో ఉంచారు. డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్లు, విద్యార్థులు, అధ్యాపకేతర సిబ్బంది కొనుగోలు చేశారు. కార్యక్రమంలో హెడ్ ప్రొఫెసర్ ఆర్.జయ మాధురి, ప్రొఫెసర్ పి.సువర్ణలత దేవి, ప్రొఫెసర్ చంటి కుమారి, కాంట్రాక్ట్ అధ్యాపకులు పాల్గొన్నారు.

దళిత బహుజనుల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-పాకాల: పాకాల అంబేద్కర్ భవన అభివృద్ధికి, దళిత బహుజనుల అభివృద్ధికి తమ వంతు కషి చేస్తానని నూతనంగా ఎన్నికైన అంబేద్కర్ భవన అధ్యక్షుడు గుండ్లపల్లి అంజనేయులు అన్నారు. అంబేద్కర్ భవన మాజీ అధ్యక్షులు ఆనందయ్య, భవన మాజీ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన భవన అధ్యక్షుడు గుండ్లపల్లి అంజనేయులు మాట్లాడుతూ ప్రతి ఆరు నెలలకొకసారి జనరల్ బాడీ మీటింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ రెండు సంవత్సరాల వరకు కొనసాగిస్తామని తెలిపారు. భవన అధ్యక్షుడుగా గుండ్లపల్లి అంజనేయులు, ఉపాధ్యక్షుడుగా పి నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా గణేష్, ఉప కార్యదర్శిగా గోపాలయ్య, కోశాధికారిగా శివప్రసాద్, ఆర్గనైజింగ్ సభ్యులుగా ప్రభాకర్, నరసింహులు, చిన్నబ్బలను ఎన్నుకున్నారు.

ఘనంగా ప్రపంచ దోమల నివారణ దినోత్సవం

ప్రజాశక్తి-యర్రావారిపాలెం: మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ లీనా కుమారి ఆధ్వర్యంలో ఆసుపత్రి సిబ్బందితో కలిసి ఆదివారం ప్రపంచ దోమల నివారణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ లీనాకుమారి మాట్లాడుతూ దోమల నివారణకు ప్రతి శుక్రవారం డ్రై డే పాటించి ఇంటి చుట్టుపక్కల వ్యర్థాలను, మురుగునీరు, పేడ దిబ్బలు, పిచ్చి మొక్కలు లేకుండా శుభ్రపరచుకోవాలని తెలిపారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

భౌతికశాస్త్రంలో రెడ్డిబాబుకు డాక్టరేట్

ప్రజాశక్తి-క్యాంపస్:శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం భౌతిక శాస్త్ర విభాగపు పరిశోధక విద్యార్థి పూజారి రెడ్డిబాబుకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు పరీక్షల నియంత్రణాధికారి మూడే దామ్లా నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆచార్య బి. దేవప్రసాదరాజు పర్యవేక్షణలో " స్ట్రక్చరల్ అండ్ ఎలక్ట్రికల్ స్టేట్ డైనమిక్స్ ఆఫ్ అయాన్స్ డొట్ ఆల్కలి మెటల్స్ బేస్డ్ పాస్పేట్స్ గ్లాసెస్ ఫర్ విజువల్ డివైస్ డిస్ప్లే అప్లికేషన్స్ " అంశంపై సిద్ధాంత గ్రంథాన్ని వర్సిటీకి సమర్పించినట్లు వివరించారు. రెడ్డిబాబు పలు జాతీయ, అంతర్జాతీయ పరిశోధనా జర్నల్స్ లలో అనేక పరిశోధన పత్రాలను ప్రచురించినట్లు వెల్లడించారు. అనేక జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో పాల్గొని పరిశోధనా పత్రాలు సమర్పించారు. రెడ్డిబాబుకు డాక్టరేట్ అవార్డు రావడంపై పలువురు ఆచార్యులు, పరిశోధకులు, బంధు మిత్రులు శుభాకాంక్షలు తెలిపారు.

ఆటో డ్రైవర్ల వర్కర్స్ యూనియన్ ప్రారంభం

ప్రజాశక్తి-పాకాల: మండలంలో బహుజన ఆటో డ్రైవర్ల వర్కర్స్ యూనియన్‌ను అంబేద్కర్ భవన అధ్యక్షుడు ఆనందయ్య ఆదివారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఐక్యంతో ఆటో డ్రైవర్ల, కార్మికుల సమస్యలు సాధించడానికి కషి చేయాలన్నారు. కార్యక్రమంలో బహుజన ఆటో వర్కర్ల యూనియన్ అధ్యక్షులు నాగరాజు, ప్రధాన కార్యదర్శి శేఖర్, ఆటో వర్కర్స్ యూనియన్ సభ్యులుగా మోహన్, రెడ్డప్ప, శేఖర్ , నాగరాజు, గోవర్ధన్, రెడ్డప్ప, ఆనంద, నూర్‌బాషా, దేవేంద్ర, ప్రసాద్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

ప్రజాశక్తి-సూళ్లూరుపేట: లయన్స్ క్లబ్ ఆఫ్ సూళ్లూరుపేట షార్ ఆధ్వర్యంలో శ్రీ తులసి ఆయుర్వేదిక్ హాస్పిటల్ సహకారంతో ఆదివారం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. కోటపోలూరు శివాలయం ఆవరణలో జరిగిన వైద్య శిబిరాన్ని ఒద్దెపూడి రాజగోపాల్ రెడ్డి ప్రారంభించారు. క్యాంపు ఛైర్మన్ రాధాకష్ణ రావు, అధ్యక్షులు కామిరెడ్డి ఆదిశేషా రెడ్డి, కార్యదర్శి శ్రీనివాసులు జెట్టి, ట్రెజరర్ అప్పారావు, కోగిలి జయరామిరెడ్డి చారిటబుల్ సొసైటీ వారి నేపధ్యంలో డాక్టర్ శివప్రసాద్ పాల్గొన్నారు.

విద్వేషాలు రెచ్చగొట్టే రాజకీయాలు మానుకోవాలి

ప్రజాశక్తి- పిచ్చాటూరు : విద్వేషాలు రెచ్చగొట్టి పచ్చని పల్లెల్లో విషపు వాతావరణం సష్టించి రాజకీయాలు చేయడం టీడీపీ నాయకులు మానుకోవాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం హితవు పలికారు. పిచ్చాటూరులో ఆదివారం పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు. పంచాయతీ ఉప ఎన్నికల్లో ఏకగ్రీవం కోసం కషి చేసి ఉంటే పల్లెల్లో ఆహ్లాదకర వాతావరణం నెలకొంటుందన్నారు. స్వార్థ రాజకీయాలు కోసం పల్లెల్లో అలజడి వాతావరణం సష్టించి ఎన్నికలకు వెళ్లడం ఎంతవరకు సబబు అని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలు శ్రీరామ రక్షగా ప్రజలు వైకాపా పార్టీ పక్షం నిలుస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. కుట్ర రాజకీయాలకు ఆజ్యం పోస్తున్న విషయం ప్రజలు గమనించి ఉప ఎన్నికల్లో వైసీపీ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించారని తెలిపారు. ఈనెల 28న నగరిలో ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కె.వి.భాస్కర్ నాయుడు, నాగలాపురం మండల కన్వీనర్ ఆపరంజిరాజు, సత్యవేడు మండల కన్వీనర్ సుశీల్‌కుమార్ రెడ్డి, ఎంపీటీసీ రమేష్‌రాజు, మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ పాల పద్మనాభం, సచివాలయం కన్వీనర్ తొప్పయ్య, చలపతి రాజు, చెంగలరాయల్ రెడ్డి, చిన్నదొర, సురేష్ కుమార్, బాబురెడ్డి, మోహన్, చంద్రశేఖర్, రమేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అల్లత్తూరులో మహాశక్తి చైతన్య రథయాత్ర

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: అల్లత్తూరు గ్రామంలో టీడీపీ మహిళా అధ్యక్షురాలు వరలక్ష్మి, ఉష ఆధ్వర్యంలో మహాశక్తి చైతన్య రథయాత్ర కార్యక్రమాన్ని చేపట్టారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందించారు. రచ్చబండ కార్యక్రమంలో పాల్గొని మహిళా శక్తి పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో సత్యవేడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి హెలెన్, మాజీ ఎమ్మెల్యే హేమలత, బీఎన్ కండ్రిగ అధ్యక్షుడు సుధాకర్‌నాయుడు, క్లస్టర్ ఇన్‌ఛార్జి కన్నయ్యనాయుడు, గ్రామ అధ్యక్షులు గురవయ్య, గోపి, సుబ్రమణ్యం, మనోహర్‌నాయుడు, మునెయ్య, మధు నాయుడు, బాబు, వెంకటేష్, మోహన రామిరెడ్డి, ఆదిరెడ్డి, పొల్లయ్య, రవి, అక్కయ్య, రాహురెడ్డి, ఆనంద్, లక్ష్మి, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిరూరల్: శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆ పార్టీ మండల నాయకులు ఆదివారం రెడ్డిపల్లి పంచాయతీలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. మండల క్లస్టర్ ఇన్‌ఛార్జి చెంచయ్య నాయుడు మాట్లాడుతూ 2024 లో జరగబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బొల్లినేని జగన్నాథం నాయుడు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కామేష్ యాదవ్, మండల మహిళా అధ్యక్షులు రత్నకరం సుభా షిని, మాజీ వైస్ ఎం.పి.పి దొరైరాజ్, తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గూడూరు: గూడూరు టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు కొండూరు వెంకటేశ్వర్లు రాజు సూచనలతో పురిటిపాలెంలో నెలపాటి పెంచల ప్రసాద్ సహకారంతో రాష్ట్ర మహిళా కార్యదర్శి గుండాల లీలావతి ఆధ్వర్యంలో ఇంటింటికీ కరపత్రాలు పంచి పెట్టారు. మహిళలతో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మహిళా శక్తి నాయకులు పార్లమెంట్ కార్యదర్శి గుండాల భారతి, నియోజకవర్గ మహిళా అధ్యక్షులు తాళ్ళ సుబమ్మ, మాజీ కౌన్సిలర్ కోడిపర్తి కల్పన, నియోజకవర్గ మహిళలు సుబ్బరత్నమ్మ, కీర్తిపాటి సుధ, రాష్ట్ర కార్యదర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి, జయంపు సుధాకర్ రెడ్డి, మన్నారపు నరేష్, దారా ప్రభాకర్, సైదాపల్లి గోవర్ధన్, మహిళలు తదిరులు పాల్గొన్నారు.

సేవాగుణం దేవుడిచ్చిన వరం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : సేవా గుణం దేవుడిచ్చిన వరమని శ్రీకాళహస్తీశ్వరా లయ పాలక మండలి ఛైర్మన్ అం జూరు తారక శ్రీనివాసులు అన్నారు. హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 141వ నెల ప్రత్యేక ప్రతిభావంతులకు నిత్యావసర వస్తు వులు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీనివాసులు మాట్లాడుతూ నేటి సమాజంలో కుటుంబ బంధుత్వ బాంధవ్యాలు నశించిపోతున్నాయని, ఎవరికి వారు స్వార్థపూరితంగా జీవిస్తున్నారని వాపోయారు. యాంత్రిక జీవనంలో కొట్టుకుపోతున్న తరుణంలో కొందరు సమాజం కోసం తాను బతుకుతూ తనతో పాటు మరో నలుగురు బతకాలన్న ఆలోచనతో ముందుకు వచ్చి సేవాభావంతో పదిమందికి సహాయం చేస్తుండటం అభినందనీయమన్నారు. మునీర్ బాషా, రమేష్ బాబు, న్యాయవాది రాజేశ్వరరావు, కంటా ఉదయ్ కుమార్, హరి నాయుడు, పుణ్యం ఢిల్లీ కుమార్, బాబా ఫరీద్, గాంధీ, గిరి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి -సత్యవేడు: శ్రీసిటీ పోలీస్ స్టేషన్ ఎస్సై ప్రవీణ్ కుమార్‌పై చర్యలు తీసుకోవాలని కేవీపీఎస్ నాయకులు డిమాండు చేశారు. రాచపాళెం గ్రామ దళితవాడకు చెందిన కుమార్‌ను అగ్రకులస్థులు, నాయకులు ఆరుగురు కలసి హత్యాయత్నం చేసి ప్రాణాపాయ స్థితిలో వదిలేసి వెళ్లిన సంఘటన జరిగిన నాలుగు రోజులు అనంతరం మృతిచెందాడు. నిందితుల్లో ఒకరు జరిగిన సంఘటన బయట పెట్టినా పోలీసులు పట్టించుకోకపోవడం దారుణమని.. కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి అరుణా చలం వాపోయారు. సమాజాన్ని కాపాడాల్సిన పోలీసు అధికారులు అధికార పార్టీ నాయకులు చేసే తాప్పులను కప్పి ఉంచడానికి ప్రయత్నం చేయడం సిగ్గుచేటని విమర్శించారు. ఇప్పటికైనా స్పందించి దళిత కుటుంబానికి న్యాయం చేయకుంటే జిల్లా వ్యాప్తంగా దళిత సంఘాలను ఐక్యం చేసి పోరాడుతామని హెచ్చరించారు. సీఐటీయూ నాయకులు రమేష్‌తో కలిసి బాధిత కుటుంబ సభ్యులను కలిసి వివరాలు తెలుసుకొన్నారు. సోమవారం సత్యవేడు సీఐటీయూ ఆఫీస్‌లో ప్రజాసంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.

విశ్వం స్కూల్స్ అధినేతకు అభినందన

ప్రజాశక్తి - క్యాంపస్ : జీవ దియోలాజికల్ ఓపెన్ యూనివర్సిటీ, చెన్నై వారు విశ్వం విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఎన్.విశ్వ నాథ్ రెడ్డి కు గౌరవ పురస్కారం అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభివద్ధి కి విశ్వం విద్యా సంస్థల వారు చేస్తున్న కృషి, అంకితభావం, జాతీయ స్థాయి సైనిక్ స్కూల్స్, మిలిటరీ స్కూల్స్, నవోదయ వంటి పోటీ పరీక్షలకు గత 33 సంవత్స రాలుగా విద్యార్థులకు శిక్షణ ఇస్తూ జాతీయ స్థాయిలో ప్రథమ ర్యాంకులతో పాటు ఉత్తమ ఫలితలను సాధిస్తూ విద్యార్థులను తీర్చిదిద్దుతున్న విధానాన్ని కొనియాడారు. ఘనంగా సన్మానించారు.

పేదలకు సాగు భూములు ఇవ్వాలి

ప్రజాశక్తి-బాలాయపల్లి: పేదలు సాగు చేసుకున్న భూములను పేదలకే ఇవ్వాలని వ్యవసాయ కార్మిక కూలి సంఘం రాష్ట్ర ఉపా ధ్యక్షులు సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు పేర్కొన్నారు. ఆదివారం మండ లంలోని అలిమిలి గ్రామంలో పేదలు సాగు చేసుకుంటున్న భూములకు శాశ్వత హక్కు కల్పించాలని సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్నాథం, లక్ష్మమ్మలు సర్వే నంబరు 129 లో సాగు చేసుకుంటున్న భూములకు శాశ్వత హక్కు కల్పించాలన్నారు. రెవెన్యూ అధికారులు పేదల భూములకు సంబంధించి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వాపోయారు. పేదల సాగు భూములకు వెంటనే పట్టాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు వడ్డిపల్లి చంగయ్య, సిపిఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహా కుంభాభిషేకంలో పవిత్రారెడ్డి

ప్రజాశక్తి -ఏర్పేడు: మండలంలోని నచ్చనేరి పంచాయతీ దుర్గిపేరి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ విజయ గణపతి ఆలయ మహా కుంభాభిషేక కార్య క్రమంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమార్తె పవిత్రారెడ్డి పాల్గొన్నారు. అలాగే కష్ణంపల్లి గ్రామంలో ముత్యాలమ్మ తల్లి కొలుపు సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్నారు. కార్య క్రమంలో వైస్ ఎంపీపీ శ్రీని వాసులు యాదవ్, దుర్గిపేరి సర్పంచ్ మునిరామ్‌రెడ్డి, భాస్కర్ రెడ్డి, కేశ వులు, పెంచలయ్య, మోహన్ రెడ్డి, సిద్దయ్య, రాఘవరెడ్డి, గురునాథం, పవన్ యా దవ్, కుమా ర్ రాజా, కృష్ణంపల్లి సర్పంచ్ రాజేశ్వరి, మల్లికార్జున్ రెడ్డి, మధు, చంద్రారెడ్డి పాల్గొన్నారు.

మెడికల్ క్యాంపు విజయవంతం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): చంద్రగిరి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సహకారంతో తిరుపతి ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మెడికల్ క్యాంపు విజయవంతమైనట్లు కమిటీ కార్యదర్శి బాలచంద్ర తెలిపారు. ఈనెల ఆరవ తేదీన ప్రెస్ క్లబ్ సభ్యుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా నిర్వహించిన 42 రకాల వైద్య పరీక్షలను 304 మంది సభ్యులు ఉపయోగించుకున్నారన్నారు. ఆ వైద్య పరీక్షల నివేదికలను ఆదివారం ప్రెస్ క్లబ్లో ప్రముఖ ఆసుపత్రుల వైద్యులు పరిశీలించడం జరిగిందన్నారు. నివేదికల ఆధారంగా తగిన వైద్య సలహాలను ప్రెస్ క్లబ్ సభ్యులకు తెలియజేయడం జరిగిందన్నారు. జర్నలిస్టుల ప్రమాద బీమా ప్రీమియంను పూర్తిగా చెల్లించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. ప్రెస్ క్లబ్ కి సొంత స్థలం సాధించేందుకు కమిటీ పనిచేస్తోందని, ప్రెస్ క్లబ్ అభివద్ధి, సభ్యుల సంక్షేమానికి నిరంతరం కషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వైద్య సేవలు అందించిన వైద్యులను కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు, సీనియర్ జర్నలిస్టులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నడకతో సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాశక్తి - పుత్తూరుటౌన్ : నడక సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని ఇంటర్నేషనల్ వాకర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కోనేటి రవిరాజు పేర్కొన్నారు. ఆదివారం శరత్ కుమార్ రాజు, కోనేటి రవిరాజు ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ గవర్నర్ రెడ్డివారి ప్రభా కర్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఏరియా వైస్ ప్రెసిడెంట్ మాధవరావు మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని.. నడకతో మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చని తెలిపారు. సమావేశంలో కోనేటి రవిరాజు చేసిన సేవలు గుర్తించి ఘ నంగా సన్మానించారు. కార్యక్రమంలో ఫాస్ట్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ సుధాకర్ రెడ్డి , ఫాస్ట్ రీజనల్ కౌన్సిలర్ కొండూరు శరత్ కుమార్ రాజు, జె. ఆర్ .ప్రతాప్, కష్ణ ప్రసాద్, వాకర్స్ ఇంటర్నేషనల్ పి.ఆర్.ఓ గోపి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పాళెంకోట పంచాయతీ ఏకగ్రీవం

ప్రజాశక్తి-వెంకటగిరి రూరల్ : వెంకటగిరి మండలంలోని పాళెంకోట పంచాయతీ ఉప ఎన్నికలలో యాకసిరి వేణుగోపాల్ రెడ్డిని సర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపఎన్నిక ఏర్పాటు చేయడంతో ఆ గ్రామంలో ఎవరూ పోటీ లేకుండా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏకగ్రీవ ఎన్నికపై వైసిపి నాయకులు సదానంద రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి అభినందనలు



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): చంద్రగిరి నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, తుడా ఛైర్మన్‌గా నియమితులైన చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆదివారం తిరుపతి రూరల్ మం డలం మాజీ అధ్యక్షులు చిల మంద మునికష్ణయ్య, మంగళం పంచాయతీ వైసిపి నాయకులు పెద్ద ఎత్తున వెళ్లి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రణధీరపురం గ్రామ పంచాయతీ ఉపసర్పంచి మల్లెమొగ్గల ఉమాపతి, మాజీ ఉమ్మడి శెట్టి పల్లె పంచాయతీ ఉప సర్పంచి రమేష్, నాయకులు ఆవుల సురేష్ యాదవ్, ప్రసాద్, లక్ష్మయ్య, కొత్త మంగళం పంచాయతీ వార్డు సభ్యులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఆచార్యులు సూర్యనారాయణకు బెస్ట్ సైంటిస్ట్ అవార్డు

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యా లయం పరిధిలోని వెటర్నరీ కళా శాలలో ఐఎల్ఎఫ్సి విభాగం అధి పతిగా పని చేస్తున్న ఆచార్య ఎన్వీఎస్ సూర్యనారా యణకు ఉత్తమ వెటర్నరీ శాస్త్రవేత్త అవార్డు లభించింది. కిసాన్ మహోత్సవాన్ని పురస్కరిం చుకొని ఏరు వాక ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం గుంటూ రులో నిర్వహించిన వ్యవసాయ వార్షిక అవార్డుల ప్రధాన ఉత్సవంలో ఆయన ఈ అవార్డును స్వీకరించారు. కేఎల్ యూనివర్సిటీ వ్యవసాయ వార్షికోత్సవంలో భాగంగా ఆచార్య సూర్యనారాయణ బెస్ట్ సైంటిస్ట్ అవార్డుతో ఘనంగా సత్కరించారు. ఈ అవార్డు రావడం పట్ల వర్సిటీ ఉన్నతా ధికారులు, డీన్ లు ఆచార్య సర్జన్ రెడ్డి, ఆచార్య జెవి రమణ, ఆచార్య వెంకట నాయుడు, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

రాజీవ్‌గాంధీకి నివాళులు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని పాతబస్టాండు ప్రాంతంలోని గడియారం స్తంభం వద్ద దివంగత నేత, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. వెంకటగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పంటా శ్రీనివాసులురెడ్డి, సర్వేపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. నాయకులు వేమయ్య, నాగ భూషణం, భాస్కర్ రెడ్డి, శంకరయ్య, మూర్తి, మురళి, అరవ పార్వతయ్య, తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

కోడి పందేలపై పోలీసుల దాడి

ప్రజాశక్తి -తొట్టంబేడు: గొట్టిపూడి గిరిజనకాలనీ సమీపంలో శనివారం సాయంత్రం కోడిపందేలపై ఎస్సై విక్రం ఆధ్వర్యంలో పోలీసులు దాడి చేశారు. ఈ సందర్భంగా ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. రెండు పందెం కోళ్లు, రూ.2 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు.

పాలకు గిట్టుబాటు ధర కల్పించాలి

ప్రజాశక్తి-వరదయ్యపాలెం: పాలకు గిట్టుబాటు ధర ఇవ్వాలని మండల పాల ఉత్పత్తిదారుల కమిటీ డిమాండ్ చేసింది. ఆదివారం మండల కేంద్రంలో నాపా కష్ణమూర్తి ఆధ్వర్యంలో మండల పాల ఉత్పత్తిదారుల కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో పాల ఉత్పత్తిదారుల కమిటీ గొర్రెలు, మేకల పెంపకందారుల ఉమ్మడి చిత్తూరు జిల్లా డైరెక్టర్ చిన్ని రాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో వ్యవసాయం తర్వాత పాల ఉత్పత్తి అతి పెద్ద వ్యవస్థ అని.. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో మారుతున్న పరిస్థితులలో పాల ఉత్పత్తిదారులు తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో మండలానికి చెందిన రైతులు తడ చెల్లయ్య, శ్రీను, చంద్రశేఖర్, సిద్దులయ్య శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సీతారాముల సేవలో పవిత్రారెడ్డి

ప్రజాశక్తి- తొట్టంబేడు: మండలంలోని కారాకొల్లు పంచాయతీ శ్రీకష్ణపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీ సీతారాముల ఆలయ మహా కుంభాభిషేక కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమార్తె బియ్యపు పవిత్రారెడ్డి పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. గ్రామస్థులు పవిత్రారెడ్డిని ఘనంగా సన్మానించి స్వామి, అమ్మవార్ల దర్శన ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో తొట్టంబేడు మండల కన్వీనర్ ఉన్నం వాసు దేవ్ నాయుడు, సర్పంచ్ లత, చంద్ర, సురేష్, చిరంజీవి, కిషోర్, లక్ష్మి, వసంతమ్మ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పెరుపాలిటమ్మ జాతర



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: పుత్తూరు మున్సిపాలిటీలోని భవానీ నగర్ పెరుపాలిటమ్మ జాతర ఆదివారం ఘనంగా నిర్వహించారు. భక్తులు అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేశారు. నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భానుప్రకాష్ ను ప్రత్యేక ఆహ్వానం పలికారు. అమ్మవారికి ప్రత్యేక అభిషేకం పూజలు చేయించారు. కౌన్సిలర్ కేశవాచారి ఘనంగా శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గాలి జీవరత్నం నాయుడు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ బిసిఆర్ యుగంధర్, టిడిపి నాయకులు,భవాని నగర్ యువకులు పాల్గొన్నారు.

వేడుకగా మహాభారత ఉత్సవాలు

ప్రజాశక్తి-చంద్రగిరి: చంద్రగిరి నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి చంద్రగిరిలో జరుగుతున్న మహాభారత ఉత్సవాలకు నాయకులు, కార్యకర్తలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా అర్జున తపస్మాన్ ఘట్టంలో ఆమె పాల్గొని సారెను సమర్పించారు.

రసాయన శాస్త్రంలో నాగరాజుకు డాక్టరేట్

ప్రజాశక్తి-క్యాంపస్: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర విభాగపు పరిశోధక విద్యార్థి బి.నాగ రాజుకు డాక్టరేట్ ప్రదానం చేసినట్టు పరీక్షల నియంత్రణ ాధికారి మూడే దామ్లానాయక్ తెలిపారు. ఆచార్య సి. వెంకట్రావు పర్యవేక్షణలో " సింథసిస్ ఆఫ్ బయోయాక్టివ్ నావల్ హెట్రో సైక్లిక్ కాంపౌండ్స్" అంశం పై సిద్ధాంత గ్రంథాన్ని వర్సిటీకి సమర్పించినట్లు వివరించారు. నాగరాజు పలు జాతీయ, అంతర్జాతీయ పరిశోధనా జర్నల్స్ లలో అనేక పరిశోధన పత్రాలను ప్రచురించినట్లు వెల్లడించారు. అనేక జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో పాల్గొని పరిశోధనా పత్రాలు సమర్పించారు. నాగరాజుకు డాక్టరేట్ అవార్డు రావడంపై పలువురు ఆచార్యులు, పరిశోధకులు, బంధుమిత్రులు శుభాకాంక్షలు తెలిపారు.